## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల   గురువారం 29 ఆగస్టు 2024   పేజీలు : 4 వెల : 2.00


## దేశ వ్యతిరేక పోస్టులు పెడితే..
## ఇకపై అంతే సంగతలు..!



**మన వార్త** దేశ వ్యతిరేక పోస్టులు పెడితే.. ఇకపై అంతే సంగతలు..! ఏకంగా పడే శిక్ష జీవిత ఖైదే.. అంటోంది ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం. అటు.. సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లకు బంపర్ ఆఫర్ ప్రకటించింది. ఈ రెండింటికి సంబంధించి సరికొత్త సోషల్ మీడియా పాలసీ తీసుకొచ్చింది యోగీ సర్కార్. ప్రపంచవ్యాప్తంగా సోషల్ మీడియా వినియోగం విపరీతంగా పెరిగిపోయింది. ఎక్కడ ఏం జరిగినా క్షణాల్లో తెలిసిపోతోంది. సోషల్ మీడియా ద్వారా వైరల్ అవుతోంది. అయితే.. కొన్ని సందర్భాల్లో మంచి జరుగుతున్నా.. కొన్ని సందర్భాల్లో దుర్వినియోగం అవుతోందన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. కొందరు ఇష్టం వచ్చినట్లు పోస్టులు పెడుతూ కేసులతో జైళ్ల పాలవుతున్న పరిస్థితులు దర్శనమిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే.. తప్పుడు సమాచారానికి.. ఇష్టరీతి పోస్టులకు చెక్ పెట్టేందుకు సిద్ధమైంది ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం. సోషల్ మీడియాలో తప్పుడు కంటెంట్‌ను ప్రచారం చేసేవారి ఆట కట్టించడమే లక్ష్యంగా కీలక నిర్ణయం తీసుకుంది ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సర్కార్. యూపీ ప్రభుత్వం తీసుకొస్తున్న ఈ సరికొత్త సోషల్ మీడియా పాలసీకి యోగీ కేబినెట్ ఆమోదం తెలిపింది. దీని ద్వారా సోషల్ మీడియాలో ఇష్టం వచ్చినట్లు పోస్టులు పెట్టేవారిపై కొరడా ఝుళిపించబోతోంది. దేశానికి వ్యతిరేకంగా పోస్టులు పెట్టేవారికి కఠిన శిక్షలు విధించేందుకు రెడీ అవుతోంది. ప్రధానంగా.. డిజిటల్ ఫ్లాట్‌ఫామ్‌ల దుర్వినియోగం వల్ల జరిగిన నష్టాలను చట్టపరంగా పరిష్కరించేందుకు కూడా ఈ కొత్త పాలసీ ఉపయోగపడుతుందని యూపీ ప్రభుత్వం భావిస్తోంది. దీని ద్వారా.. దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా పోస్టులు పెట్టిన వారిపై తీవ్రతను బట్టి కనీసం మూడేళ్ల జైలు శిక్ష నుంచి జీవిత ఖైదు విధించే అవకాశం ఉంటుంది. ఇక, ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న స్కీమ్స్‌పైనా ప్రజలకు అవగాహన కల్పించబోతోంది. ప్రభుత్వ పథకాలను ప్రచారం చేసేవారికి డబ్బులు చెల్లించబోతోంది.

### కేసీఆర్‌ను ఇబ్బంది పెట్టాలనే దురుద్దేశంతోనే నన్ను జైలుకు పంపిండ్రు
## పోరాటం నా రక్తంలోనే ఉన్నది



**మన వార్త** పద్దెనిమిదేండ్లు నేను రాజకీయాల్లో ఉన్న.. ఎన్నో ఎత్తుపల్లాలు చూసిన.. ఒక తల్లిగా ఐదున్నర నెలలు పిల్లలను, కుటుంబాన్ని వదిలి ఉండడమన్నది చాలా ఇబ్బందికర విషయం.. నన్ను నా కుటుంబాన్ని ఇబ్బందుల పాలు చేసినవారికి తప్పకుండా వడ్డీతో సహా చెల్లిస్తం.. సమయం వస్తది.. తప్పకుండా చెల్లిస్తం' అంటూ ఎమ్మెల్సీ కవిత ఉద్వేగానికి లోనయ్యారు. 'నేను తెలంగాణ బిడ్డను. కేసీఆర్ బిడ్డను. నేను తప్పు చేసే ప్రసక్తే లేదు. నేను మొండిదాన్ని. అనవసరంగా జైలుకు పంపి నన్ను జగమొండిని చేసిన్రు' అంటూ ఉబికి వస్తున్న కన్నీళ్లను ఉగ్గబట్టుకొని మాట్లాడారు. మంగళవారం తీహార్ జైలు నుంచి బయటికి వచ్చాక ఆమె తన కొడుకును ముద్దాడారు. భర్త అనిల్‌రావు, అన్న కేటీఆర్‌ను ఆలింగనం చేసుకొని కన్నీటిపర్యంతమయ్యారు. మాజీ మంత్రి హరీశ్‌రావు సహా కుటుంబసభ్యులను కలుసుకొని ఉద్విగ్నానికి లోనయ్యారు. అనంతరం ఆమె మీడియాతో కొంతసేపు మాట్లాడారు. తనను ఉద్దేశపూర్వకంగా రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగా జైలుకు పంపారని నిప్పులు చెరిగారు. 'జై తెలంగాణ..జై తెలంగాణ.. అందరికీ నమస్కారం. ఐదున్నర నెలల తర్వాత మీ అందర్నీ కలవటం చాలా సంతోషం. ఇక్కడికి వచ్చినటువంటి బీఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, మీడియా మిత్రులకు అందరికీ పేరుపేరునా నమస్కారాలు. ఇటువంటి కష్టసమయంలో నాకూ నా కుటుంబానికి తోడున్న వారందరికీ హృదయపూర్వకంగా పాదాభివందనాలు తెలియజేస్తున్నా' అంటూ కంటతడి పెట్టుకున్నారు. నేను తెలంగాణ బిడ్డను..'ఐదున్నర నెలల తరువాత నా కొడుకు, నా భర్త, నా అన్నతో కలిసే అవకాశం లభించింది. అందరికీ తెలుసు. రాజకీయ కక్షతోనే నన్ను జైల్లో పెట్టారు. ఇబ్బందేమీ లేదు. తప్పకుండా మేం పోరాటం చేస్తాం. ఎవరి గురించి చెప్పే అవసరం లేదు. నేను తెలంగాణ బిడ్డను. నేను కేసీఆర్ బిడ్డను. కేసీఆర్ బిడ్డగా నేను తప్పు చేసే ప్రసక్తే లేదు. ప్రజాక్షేత్రంలో ఇంకా గట్టిగా పనిచేస్తం. కమిట్‌మెంట్‌తో పనిచేస్తం. అందరితో కలిసి పనిచేస్తం. న్యాయం కోసం పోరాటం చేస్తం. రాజకీయంగా యుద్ధమే చేస్తం. అకారణంగా.. అన్యాయంగా రాజకీయ కక్షసాధింపులో భాగంగా కేసీఆర్ బిడ్డను ఇబ్బంది పెట్టడం ద్వారా కేసీఆర్‌ను ఇబ్బంది పెట్టాలనే దురుద్దేశంతో జైలుకు పంపారు' అని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు.

## తెలంగాణ ప్రజలకు రేవంత్ సర్కార్ గుడ్ న్యూస్...



**మన వార్త** తెలంగాణ రాష్ట్రంలో అర్హులందరికీ రేషన్‌కార్డులు, ఆరోగ్యకార్డులు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. ఏళ్లుగా వీటి కోసం ఎదురు చూసిన వారి ఇబ్బందులు ఇక తొలగున్నాయని సీఎం స్పష్టత ఇచ్చారు. ఇందుకోసం వచ్చే నెలలో ప్రత్యేకంగా ప్రజాపాలన నిర్వహించనున్నారు. సెప్టెంబరు 17 నుంచి పది రోజులపాటు అవసరమైన వివరాలను సేకరించనున్నారు. రాష్ట్రంలో ఇకపై రేషన్ కార్డులు, ఆరోగ్య కార్డులకు లింక్ ఉండదని, వేర్వేరుగా కార్డులు జారీ చేయనున్నట్లు సీఎం తెలిపారు. రాజీవ్‌ఆరోగ్యశ్రీ వైద్యసేవలకు, సీఎంఆర్‌ఎఫ్ నుంచి సాయం అందించేందుకు ఈ హెల్త్‌కార్డులే ప్రామాణికంగా ఉంటాయన్నారు. డిజిటల్ హెల్త్ కార్డుల జారీకి ఎలాంటి పద్ధతి అనుసరించాలనే విధి విధానాలపై చర్చించారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి హెల్త్ ప్రొఫైల్ నమోదు చేసేందుకు ఏయే వైద్య పరీక్షలు చేయాలి, గ్రామాల్లో ప్రత్యేకంగా ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలా? అనే అంశాన్ని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. డిజిటల్ హెల్త్ కార్డులకు సంబంధించి ఫ్రాన్స్‌లో అనుసరిస్తున్నా విధానాలను అనుసరించాలని, ఈ విధానాన్ని సమగ్రంగా పరిశీలించాలని అధికారులకు సూచించారు.

## మోదీ శాంతి సందేశం మెచ్చుకోదగినది




**మన వార్త** భారత ప్రధాని నరేంద్ర మోదీ శాంతి సందేశం గొప్పదని అమెరికా ప్రెసిడెంట్ బైడెన్ అన్నారు. మోదీ తన పర్యటనతో ఉక్రెయిన్?కు శాంతి సందేశం పంపారని ప్రశంసించారు. పోలెండ్, ఉక్రెయిన్ దేశాల్లో మోదీ పర్యటన విశేషాలను తెలుసుకునేందుకు తాను ఆయనతో ఫోన్?లో మాట్లాడానని బైడెన్ ట్వీట్ చేశారు. "మోదీ ఇటీవల పోలెండ్, ఉక్రెయిన్ దేశాల్లో పర్యటించారు. ఆ విశేషాలను తెలుసుకునేందుకు ఆయనతో ఫోన్?లో మాట్లాడా. మోదీ శాంతి సందేశం, మానవతావాద మద్దతు మెచ్చుకోదగినది. ఇండో-పసిఫిక్?లో శాంతి, శ్రేయస్సు కోసం కలిసి పనిచేయడానికి మేం మా నిబద్ధతను కూడా వెల్లడించాం" అని బైడెన్ చెప్పారు. బంగ్లాదేశ్ పరిస్థితులపైనా ఇరువురు నేతలు చర్చించుకున్నారు. ప్రాంతీయ, ప్రపంచవ్యాప్త పరిణామాలెన్నో తమ మధ్య చర్చకు వచ్చాయని మోదీ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు.

### రాజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి పొన్నం...
## వేములవాడను అభివృద్ధి చేస్తాం...




**మన వార్త** దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలియజేశారు. బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రాజన్న ఆలయంలో శ్రావణమాసం సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ%ూ% వేములవాడ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలు ఆలయంపై సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధిక భక్తులు వచ్చే ఆలయమని, ఆలయం మరింత అభివృద్ధి జరగాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వ పక్షాన దేవాలయానికి వచ్చే భక్తుల సౌకర్యానికి అనుగుణంగా శాస్త్రోక్తంగా వేదపడింతుల, శృంగేరి పీఠాధిపతి సలహా సూచన మేరకు ఆలయ విస్తరణ చేస్తామన్నారు. ఎమ్మెల్యే అది శ్రీనివాస్ తో కలిసి తిరుమలలో ఉన్న నిత్యాన్నదాన కార్యక్రమంలా వేములవాడలో కూడా నిత్యాన్నదాన సత్రం ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. భక్తులు, దాతలు కూడా సహకరించాలని, రాబోయే కార్తీక మాసంలో నిత్యాన్నదాన సత్రం ప్రారంభించాలని అనుకుంటున్నామన్నారు. తిరుమలలో వెంగమాంబ సత్రం మాదిరి వంటకి సంబంధించి అత్యాధునిక సామాగ్రితో సహా అన్ని ఏర్పాట్లు చేసే శక్తిని ఆ భగవంతుడు ప్రసాధించాలన్నారు. తిరుపతిలో అన్నదాన సత్రం ప్రారంభించిన ఎన్టీఆర్ ను జ్ఞాపకం ఉంచుకుంటామన్నారు. నిత్యాన్నదాన సత్రం భవన నిర్మాణం కోసం ప్రభుత్వం పూనుకుందన్నారు. ఇక్కడికి వచ్చే భక్తులు కోడె మొక్కులు చెల్లిస్తారని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తే భవిష్యత్ లో వేములవాడ గోశాలకి ఇబ్బందులు లేకుండా చూస్తామని అధికారి శ్రీనివాస్ ను పంపించారన్నారు. వేములవాడలో ఉన్న 2 ఎకరాల స్థలాన్ని టూరిజంకు అప్పగించామన్నారు. తెలంగాణలో రైతాంగం సమృద్ధిగా వర్షాలు కురిసి ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ స్వామి వారిని కోరుకున్నామన్నారు. భక్తులు ఇచ్చిన కోడెలు పక్కదారి పట్టకూడదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు ఎస్పీ అఖిల్ మహాజన్, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net

MANA VAARTHA


### వైద్యశాఖ ఉన్నతాధికారుల పనితీరుపై
## సీఎం తీవ్ర అసంతృప్తి



రాష్ట్రంలో డెంగ్యూ కట్టడిలో వైద్యారోగ్య శాఖ విఫలమైందని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసినట్టు సమాచారం. సచివాలయంలో నిర్వహించిన సమీక్ష సందర్భంగా వైద్యశాఖ ఉన్నతాధికారుల పనితీరుపై సీఎం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. సీజనల్ వ్యాధుల నియంత్రణకు ముందస్తుగా కార్యాచరణ రూపొందించుకొని ఎందుకు అమలు చేయలేకపోయారని రేవంత్‌రెడ్డితోపాటు వైద్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా సైతం ఆగ్రహం వ్యక్తం చేసినట్టు సమాచారం. వేలాదిగా కేసులు నమోదువుతుండ టం, విషజ్వరాలు ప్రబలుతున్నా వైద్యసిబ్బందిలో ఇంకా అలసత్వం కనిపిస్తున్నదని అసహనం వ్యక్తం చేసినట్టు తెలిసింది. ఇకపై అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించినట్టు తెలుస్తున్నది. దోమల నియంత్రణకు చర్యలు చేపట్టలేకపోయిన పంచాయతీరాజ్, పట్టణాభివృద్ధి శాఖలపైనా అసంతృప్తి వ్యక్తం చేసినట్టు సమాచారం. కనీసం ఫాగింగ్ కూడా చేయకపోవడం ఏమిటని మండిపడినట్టు తెలిసింది. శాఖల మధ్య సమన్వయం లేకపోవడం, ముందస్తు ప్రణాళిక అమలు చేయకపోవడం వల్లే రాష్ట్రంలో సీజనల్ వ్యాధులు ప్రభలుతున్నాయని ఆగ్ర హం వ్యక్తం చేసినట్టు తెలిసింది. డెంగ్యూ కట్టడికి స్పెషల్ డ్రైవ్...డెంగ్యూ కట్టడికి స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని మంత్రి దామోదర రాజనర్సింహా అధికారులను ఆదేశించారు. సీజనల్ వ్యాధుల కట్టడిపై సచివాలయంలో వైద్యారోగ్య శాఖ అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షలో మంత్రి మాట్లాడుతూ డెంగ్యూ కట్టడిపై రాష్ట్రస్థాయిలో డీపీహెచ్ ఆధ్వర్యంలో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

## వేములవాడ రాజన్నను దర్శించుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్..



**–ఆది శ్రీనివాస్ రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపిన తోట లహరి..**

**వేములవాడ, ఆగస్టు 21 (మన వార్త ప్రతినిధి నందు రావు):** హైదారాబాద్ సచివాలయంలో ప్రజాభివృద్ధి కార్యక్రమాలతో పాటు రాజీవ్ గాంధీ జయంతి వేడుకలలో పాల్గొని అనంతరం నియోజకవర్గానికి విచ్చేసిన వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి ఎప్పటిలాగే రాఖీ కట్టి మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలుపడం జరిగిందని తోట లహరి అన్నారు, అనంతరం ఆమె మాట్లాడుతూ రానున్న రోజుల్లో ప్రజా ఆశీర్వదంతో పాటు దైవ అనుగ్రహంతో ఆది శ్రీనివాస్ మరింత ఉన్నత పదవులు పొదలని శ్రీ వేములవాడ రాజరాజేశ్వర స్వామిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఆమె అన్నారు.

## కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న టిపిసిసి సభ్యులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 28 (మన వార్తా ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మున్సిపాలిటీ లోని రామటాకీస్ ఏరియాలో 28వ వార్డు నెహ్రూ బస్తి స్థానికుల ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో శ్రీకృష్ణుని, గోపికల వేషాధారణ పలువురిని ఆకట్టుకొంది. అనంతరం సభ్యులు ప్రసాదాలు పంపిణి చేసారు. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు నృత్యాలు అలరించాయి నిర్వాహకులు రమేష్ ఐలయ్య వెంకన్న ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నల్ల శ్రీను ఓబీసీ పట్టణ అధ్యక్షులు జయప్రకాష్ బొబ్బల వెంకట్ యాదవ్. ఉదయ్ కుమార్ యాదవ్ స్థానికులు మహిళలు భక్తులు యువత పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## హీరో సుమన్ జన్మదిన వేడుకలు..



**జమ్మికుంట, ఆగస్టు 28( మన వార్త ప్రతినిధి):**

అమ్మ ప్రొడక్షన్స్ బ్యానర్ లో నిర్మించిన దికాప్ సినిమాలో ప్రధాన పాత్రలో నటించిన సీనియర్ నటులు హీరో సుమన్ జన్మదిన వేడుకలు అమ్మ ప్రొడక్షన్స్ అధినేత సినీ నిర్మాత సతీష్ నిమ్మల అధ్వర్యంలో జమ్మికుంట గాంధీ చౌరస్తాలో కేక్ కట్ చేసి స్విట్లు పంపిణి చేసి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిత్ర దర్శకుడు జివన్ గౌతంకృష్ణ మాట్లాడుతూ జమ్మికుంట లో నిర్మించిన దికాప్ సినిమా షూటింగ్ కి, జమ్మికుంట పట్టణనికి విచ్చేసి షూటింగ్ లో ప్రధాన పాత్రలో నటించిన సుమన్ కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. త్వరలోనే టిజర్ విడుదల చేసి దసరా పండుగకి సినిమా ను విడుదలకు పూర్తి ఏర్పాట్లు చేస్తాం అన్నారు.అనంతరం అమ్మ ప్రొడక్షన్స్ అధినేత సినీ నిర్మాత సతీష్ నిమ్మల మాట్లాడుతూ.. అమ్మ ప్రొడక్షన్స్ బ్యానర్ లో నూతన నటినటులకు కళాకారులకు అవకాశాలు ఇస్తూ మన జమ్మికుంట లోనే సినిమా నిర్మించం మీ అందరి ప్రోత్సాహంతో ముందుకు వెళుతున్నాం అన్నారు.త్వరలోనే సినిమా ను విడుదల చేస్తాం అని తెలిపారు.

## సీజనల్ వ్యదులపట్ల అప్రమత్తంగా ఉండాలి..




**–ప్రజలకు వైద్య పరీక్షలు మందులు పంపిణి.**

**జమ్మికుంట, ఆగస్టు 28( మన వార్త ప్రతినిధి):**

జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కోరపల్లి గ్రామపంచాయతీ పరిధి లోని చింతలపల్లి గ్రామంలో డాక్టర్ హిమబిందు ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరం లో 42మందికు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఇద్దరు జ్వర పీడితులకు, రక్త పూతల నమూనాలను సేకరించి వైద్య పరీక్షల నిమిత్తం ల్యాబ్ కి పంపించారు. మరో ఇద్దరు జ్వర పీడితులకు మలేరియా కిట్స్ ద్వారా పరీక్షలు నిర్వహించారు. గ్రామస్తులకు హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి సీజనల్ వ్యాధులపై, వ్యక్తి గత పరిశుభ్రత పై మరియు పరిసరాల పరిశుభ్రత పై అవగహన కల్పించారు. అదేవిదంగా గ్రామములో డ్రై డే కార్యక్రమము నిర్వహించి పాడైన కుండలలోని, బావులలోని, కూలర్లలో నిల్వ ఉన్న నీటిలోని దోమల లార్వా లను ఇంటి ఇంటికి వెళ్లి నిల్వ వున్న నీటిని తొలగించారు. మురికి నీటీ నిల్వలలో కిరోసిన్ లేదా పాడైన ఇంజిన్ ఆయిల్ పోసి దోమల లార్వాలను ఎదగ కుండా చూడాలని గ్రామస్తులకు సూచించారు. దోమలు కుట్టకుండా దోమతెరలు, ఆలౌట్స్ వాడాలన్నారు. కాచి చల్లార్చిన మంచి నీటీ త్రాగాలని గ్రామస్తులకు సూచించారు.

## ప్రముఖ సినీ నటులు సుమన్ జన్మదిన సందర్భంగా అన్నదానం



**వేములవాడ ఆగస్టు 28 ( మన వార్తా ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**

వ్యవస్థాపక అధ్యక్షులు అఖిలభారత శ్రీ రాజరాజేశ్వరి రేణుక ఎల్లమ్మ గౌడ నిత్యా అన్నదాన సత్రం ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు తల్వార్ సుమన్ గౌడ్ జన్మదిన సందర్భంగా బుధవారం రోజున వేములవాడలో శ్రీ రాజరాజేశ్వర సన్నిధిలో 250 మంది భక్తులకు అన్నదానం చేయడం జరిగింది. మహంకాళి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మరియు ఆయురారోగ్యాలతో ఉండాలని వ్యవస్థాపక చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు బోలగం దేవయ్య గౌడ్ నేరెళ్ల నరేష్ గౌడ్ అభిమానులు దోరా ముత్యం కూర రవీందర్ కొత్తకోట విద్యాసాగర్ బుస అయ్యప్ప బోడిగే బాబు దిటి హేమంత్ శ్రీధర్ రాజు అంజయ్య రవి యాదగిరి సత్తన్న సౌజన్య రేణుక తదితరులు పాల్గొన్నారు

## ప్రైవేట్ వాహనాల పార్కింగ్ కు అడ్డాగా జమ్మికుంట బస్టాండ్..



**–నో పార్కింగ్ హెచ్చరిక బోర్డు వున్నా నో....**

**–పట్టింపు లేని అధికారులు, పాలకులు....**

**జమ్మికుంట, ఆగస్టు 28( మన వార్త ప్రతినిధి)**


జమ్మికుంట పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రైవేట్ వాహనాల పార్కింగ్ అడ్డాగా మారింది. దీంతో బస్టాండ్ ప్రాంగణంలోకి వచ్చే ఆర్టీసీ బస్సులకు ఇబ్బందికరంగా తయారయింది. ప్రయాణికులు నానా అవస్థలు పడుతున్నారు. జమ్మికుంట వ్యాపార రంగానికి అతిపెద్ద ప్రాంతంగా పేరుంది. బస్టాండ్ సమీపంలోని రైల్వే స్టేషన్ వుండటంతో హైదరాబాద్, తిరుపతి, మహారాష్ట్ర వివిధ ప్రాంతాలకు వెళ్ళడానికి ప్రజలకు జమ్మికుంట రైల్వే స్టేషన్ ప్రధాన మార్గంకావడంతో హుజూరాబాద్, వీణవంక ,ఇల్లందకుంటతో పాటు పలు ప్రాంతాల నుండి ప్రజలు బస్సుల ద్వారా జమ్మికుంట కు వచ్చి వారివారి గమ్యలకు వెళ్తుంటారు. ప్రైవేటు వాహనాలను ఇష్టానుసారంగా బస్టాండ్ లో పార్కింగ్ చేయడంతో ప్రయాణికులు బస్సు దిగాలన్నా , బస్సు ఎక్కాలన్నా నానా అవస్థలు పడుతున్నారు.హుజూరాబాద్, కరీంనగర్,భూపాలపల్లి,సుల్తానాబాద్,గోదావరిఖని నుండి వచ్చి వెళ్లే బస్సులు బస్టాండులో మలుపుకోవడానికి బస్సు డ్రైవర్లు నానా తంటాలు పడుతున్నారు.ఇటీవల హుజూరాబాద్ నుండి వచ్చిన బస్సు బస్టాండ్ లో మలుపుతుండగా ప్రైవేటు వాహనం అడ్డుగా రావడంతో వెనకాల ఉన్న మరో బస్సుకు ఢీకొట్టడంతో భారీ శబ్దం వచ్చింది. బస్సులో వున ప్రయాణికులు ఒక్కసారి ఉలిక్కిపడ్డారు.తృటిలో ప్రమాదం తప్పడంతో ఊపిరి పీల్చుకున్నారు. ప్రైవేట్ వాహనాలను బస్టాండ్ ఆవరణలో పార్కింగ్ చేయరాదని ఒకవేళ పార్కింగ్ చేసినచో 2000 రూపాయలు జరిమానా విధించబడును అని హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసినా ప్రైవేటు వాహనదారులు బేఖాతరు చేస్తూ వాహనాలను ఇష్టానుసారంగా బస్టాండ్ లో పార్కింగ్ చేస్తున్నారు. కొంతకాలంగా ఇదే తంతు కొనసాగుతున్నా పాలకులు, అధికారులు పట్టించుకోవడంలేదని ప్రయాణికులు మండిపడుతున్నారు. తక్షణమే పాలకులు అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో 18వ ఆవిర్భావ దినోత్సవం



**మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 28 మన వార్త ప్రతినిధి అంతోని :** వికలాంగుల హక్కుల పోరాట సమితి (వి ఎచ్ పి ఎస్ ) 18వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా. మల్కాజ్గిరి చౌరస్తాలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు ఎన్. వినయ్ ఆధ్వర్యంలో వి ఎచ్ పి ఎస్ 18వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు . ఆగష్టు 28 2007న మంద కృష్ణ మాదిగ సంఘం స్థాపించి విజలాంగులు వృదులు వితంతువులు ఒంటరి మహిళల పెన్షన్ రూ. 200 వందల నుండి 500 వరకు 500 వందల నుండి 1500 వందల వరకు 1500 వందల నుండి రూ. 4000 వేల వరకు వికలాంగుల పెన్షన్ త్వరలో 6000 వేలు పెంపు వృదులు వింతంతువుల ఒంటరి మహిళల పెన్షన్ రూ. 4000 పెంపు కృష్ణ మాదిగ ఉద్యమా ఫలితమే.మల్కాజిగిరిలో వి ఎచ్ పి ఎస్ ఆధ్వర్యంలో సదరం క్యాంప్ ఏర్పాటు జి ఎచ్ ఎం సి కార్యాలయంలో లిఫ్ట్ ఏర్పాటు సదరం సర్టిఫికెట్ వారంలో వచ్చే కృషి చేయుంచిన ఘనత వి ఎచ్ పి ఎస్ వికలాంగుల హక్కుల పోరాట సమితిధి.ఎక్కడ సమస్య ఉంటే వి ఎచ్ పి ఎస్ ఉంటుంది. 18వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు ఎన్. వినయ్ జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వి ఎచ్ పి ఎస్ నాయకులు జి. నర్సింహా ఎచ్. సీత మహాలక్ష్మి పాల్గొన్నారు.

## ప్రభుత్వాన్ని నిలదీసిన కొత్తగూడెం ఎమ్మెల్యే కోననేని




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 28 ( మన వార్తా ప్రతినిధి )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ ప్రభుత్వంపై సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పెద్ద ఎత్తున విమర్శలు గుప్పించారు. నేడు ఆయన మీడియాతో మాట్లాడుతూ.సీఎం రేవంత్ రెడ్డి పులి మీద స్వారీ చేస్తున్నారని అన్నారు. చెరువుల ఆక్రమణలపై శ్వేత పత్రం రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఐపీఎస్ రంగనాథ్ మంచి మనిషి అని పనిలో స్పీడ్ ఉందని కూనంనేని కొనియాడారు. చెరువులు, శికం భూమిలో పర్మిషన్ ఇచ్చిన అధికారులు, మంత్రులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్‌ను రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. కవిత ఒక ఆడపిల్ల అని.. ఆమె తప్పు చేసిందా ఒప్పు చేసిందా అనేది కోర్టులు డిసైడ్ చేస్తాయని పేర్కొన్నారు. కవిత ఆడపిల్ల ఆమెపై కక్ష ఎందుకు అని కోణంనేని ప్రశ్నించారు రాజకీయంగా ఏమైనా చేయాలనుకుంటే కెసిఆర్ తో చూసుకోవాలి ఆమెపై రాజకీయం ఎందుకని కోణంనేని ఆగ్రహం వ్యక్తం చేశారు రుణమాఫీ విషయంలో స్పష్టత ఏది రుణమాఫీ విషయంలో పట్టింపులు ఎందుకని కోణంనేని ప్రశ్నించారు ఇచ్చినవి ఇచ్చామని ఇవ్వనివి లేదని చెప్పాలని పేర్కొన్నారు రేషన్ కార్డుకు నిబంధన ఎందుకని ఆయన ప్రశ్నించారు చిన్న ప్రభుత్వ ఉద్యోగులు ఉంటారాని వారికి రుణమాఫీ చేయరా అని కోణం నేనే నిలదీశారు ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టు అందరికీ రుణమాఫీ చేయాలన్నారు సెప్టెంబర్ 17న అధికారికంగా గుర్తించాలని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులని కోణంనేని పేర్కొన్నారు సెప్టెంబర్ 17న అధికారికంగా చేస్తే ముస్లింలు వ్యతిరేకించాలని తెలిపారు.

## నాలాలు ఆక్రమించి ఇళ్లు కట్టుకుంటే నీటి ప్రవాహం రోడ్ల మీదికి..



**–మర్రి రాజశేఖర్ రెడ్డి..**

**మల్కాజిగిరి జిల్లా ఆగస్టు 28 మన వార్త అంతోని :**

అల్వాల్ డివిజన్ దినకర్ నగర్ లో ఎమ్మెల్యే పర్యటన నాలాలనుఆక్రమించుకుని ఇండ్లనునిర్మించడంతో నాలాల ద్వారా ప్రవహించే వర్షపు నీరు రోడ్ల పై నుండి ప్రవహిస్తూ ఇళ్లల్లోకి చేరడంతో వర్షాలు పడినప్పుడు ప్రమాదకరంగా మారిన చిన్నరాయుడి చెరువు పరిసర ప్రాంతాలు. చాలా కాలంగా ఉన్న ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు, ఇరిగేషన్, మున్సిపల్ మరియు రెవెన్యూ అధికారులు, స్థానిక కార్పొరేటర్లతో కలిసి ప్రత్యక్షంగా సమస్యను తెలుసుకునేందుకు పర్యటించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాలాలు ఆక్రమించి ఇళ్లు కట్టుకుంటే నీటి ప్రవాహం రోడ్ల మీదికి చేరుతుందని, దీని వల్ల ప్రమాదాలు జరుగే అవకాశం ఉందని, అధికారులు రాజకీయ వత్తిళ్ళకు లొంగకుండా, చొరవ తీసుకుని అక్రమ కట్టడాలను నివారించేందుకు చర్యలు తీసుకోవాలని, ప్రజలు కూడా అధికారులకు సహకరించాలని కోరారు, ఈ ప్రాంతంలో బాక్స్ డ్రెయిన్ నిర్మించి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు విజయ శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్, ఏ.ఈ.లక్ష్మీ, ఏ.ఈ.అరుణ్, ఇరిగేషన్ శాఖ ఏ.ఈ. పృథ్వి, నాయకులు అనికి కిషోర్ గౌడ్, మల్లేష్ గౌడ్, శరణ గిరి తదితరులున్నారు.

## తురుకవారి కుంటను కాపాడండి..



**జమ్మికుంట, ఆగస్టు 28( మన వార్త ప్రతినిధి):**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోనితురుకావారి భూమిని కాపాడాలని సామాజిక కార్యకర్త బోల్ల స్వామి తహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు.జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని సర్వే నంబర్ 561లో గల 20 ఎకరాల తురుకవారి కుంట భూమిలోని కొన్ని ఎకరాలను రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా చేసి హద్దులు పాతుకొని వ్యాపారం చేస్తున్నారని అందులో పేర్కొన్నారు.వారిపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

## మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి



**వీర్నపల్లి, ఆగస్టు 28, ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**
విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. వీర్నపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని అదనపు కలెక్టర్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యాలయం ఆవరణ, బియ్యం, ఆహార పదార్థాలు, కూరగాయలు పరిశీలించి, రిజిస్టర్ తనిఖీ, తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. ఉపాధ్యాయులు, సిబ్బంది ఎంత మంది పని చేస్తున్నారు?హాహా ఎందరు విద్యార్థులు చదువుతున్నారని అడిగి తెలుసుకున్నారు. 6 వ తరగతి నుంచి ఇంటర్ దాకా 343 మంది విద్యార్థులు చదువుతున్నారని, టీచింగ్ స్టాఫ్ 14 మంది విధులు నిర్వర్తిస్తున్నారని అదనపు కలెక్టర్ దృష్టికి జీసీడీఓ పద్మజ తీసుకెళ్లారు.అనంతరం అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ మాట్లాడారు. విద్యాలయం ఆవరణ పరిశుభ్రంగా ఉండాలని, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు పొంచి ఉన్న నేపథ్యంలో జాగ్రత్తగా ఉండాలని వివరించారు. విద్యార్థుల చదువు పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ఆయా సబ్జెక్టుల్లో నైపుణ్యాలు పెంపొందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఇక్కడ డీఈఓ రమేష్ కుమార్, తహసిల్దార్ మారుతి రెడ్డి, విద్యాలయం ఎస్ఓ నీలిమ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ అమలు చేయాలి



**-డయల్ 100 కాల్ పట్ల తక్షణమే స్పందించాలి...**
**-వార్షిక తనిఖీల్లో భాగంగా వేములవాడ రూరల్ సర్కిల్ కార్యాలయం...**
**-రూరల్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్....**

**వేములవాడ ఆగస్టు 28 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
వార్షిక తనిఖీల్లో భాగంగా ఈ రోజు వేములవాడ రూరల్ సర్కిల్ కార్యక్రమం,రూరల్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసి స్టేషన్ పరిసరాలు, స్టేషన్ రికార్డ్స్ ,వర్టికల్స్ అమలు తీరు,స్టేషన్ లో విధులు నిర్వహించే సిబ్బంది కిట్ ఆర్టికల్స్, పెండింగ్లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల సి.డి ఫైల్స్ లను తనిఖీ చేసి సర్కిల్ పరిధిలోస్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న కేసుల వివరాలు సి.ఐ ,ఎస్.ఐ లను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుల విషయంలో వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. అధికారులు,సిబ్బందికి అంకితభావంతో విధులను నిర్వర్తించాలన్నారు.నేరాల నియంత్రణకై పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ అమలు చేయాలని,విలేజ్ పోలీస్ అధికారులు తమకు కేటాయించిన గ్రామాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని గ్రామాల్లో తరచు పర్యటిస్తూ ప్రజలతో సస్సంబంధాలు కలిగి ఉండాలని, గ్రామాలకు సంబంధించిన పూర్తి సమాచారం విపివో ల దగ్గర ఉండాలని ఏదైనా సంఘటనలు జరిగితే వెంటనే ఉన్నత అధికారులకు తెలియజేయాలన్నారు.బ్లూ కోల్ట్ సిబ్బంది డయల్ 100 కాల్ రాగానే వెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని సమస్యలు పరిష్కరించాలని, రాత్రి సమయాల్లో విధులు నిర్వర్తించే బ్లూ కోల్ట్, పెట్రో కార్ సిబ్బంది పోలీస్ స్టేషన్ పరిధిలోని పాత నేరస్తులు, సస్పెక్ట్ లు, రౌడీ షీటర్లపై నిఘాను ఉంచాలన్నారు.

## రాజన్న అన్నదాన ట్రస్ట్ కు అయిదు లక్షల రూపాయిల విరాళం..



**వేములవాడ, ఆగస్టు 28 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
హనుమకొండ జిల్లా నర్సక్క పల్లి వాస్తవ్యులు ఈగ రమేష్ బుధవారం రోజు స్వామివారిని దర్శించుకుని పూజలు చేసుకునిన అనంతరం రాజన్న నిత్యాన్నదాన ట్రస్ట్ కు ఐదు లక్షల చెక్కును విరాళంగా ఆలయ ఈఓ. కె. వినోద్ రెడ్డికి అందించారు. వీరి వెంట పర్యవేక్షకులు వెల్ది సంతోష్ మరియు సీనియర్ అసిస్టెంట్ ఈశ్వర్ గారి భీమేశ్వర్, ఎస్.కుమార్ లు ఉన్నారు.

## రుద్రేశ్వర స్వామి, భద్రకాళి అమ్మవార్లను దర్శించుకున్న గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ



**హనుమకొండ ఆగస్టు28(మనవార్తప్రతినిధి కోడెపాకశ్రీకాంత్):** ప్రముఖ దేవాలయాలైన హనుమకొండ లోని వేయి స్తంభాల గుడి, వరంగల్ లోని భద్రకాళి దేవాలయాలను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ బుధవారం దర్శించుకున్నారు.హనుమకొండ వరంగల్ జిల్లాల పర్యటన నేపథ్యంలో ముందుగా హనుమకొండ లోని వేయి స్తంభాల గుడిలో శ్రీ రుద్రేశ్వర స్వామిని గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, తదితరులతో కలిసి దర్శించుకునేందుకు రాగా జిల్లా అధికారులతో పాటు ఆలయ పూజారులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు.వేదమంత్రోచ్చారణలతో ఆలయంలోనికి తీసుకెళ్లారు. ఆలయంలో శ్రీ రుద్రేశ్వర స్వామి వారిని రాష్ట్ర గవర్నర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమం అనంతరం ఆలయ పూజారులు గవర్నర్ కు ప్రత్యేక వస్త్రాలతో సత్కరించారు.దర్శనం అనంతరం గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మీడియాతో మాట్లాడుతూ చారిత్రక దేవాలయాలైన రామప్ప, వేయి స్తంభాల దేవాలయాలు ఎంతో సుందరంగా ఉన్నాయని, వేయి సంవత్సరాల పైగా చరిత్ర కలిగి ఉన్నాయని ఆయన కొనియాడారు.

## తిరుమల తరహా వేములవాడలో నిత్యాన్నదాన సత్రం




**-ఏర్పాటుకు ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తాం..**
**-సత్రం నిర్మాణానికి దాతలు ముందుకు రావాలి..**
**-భక్తులకు వేగంగా దర్శనం, మెరుగైన వసతులు కల్పించేలా చర్యలు..**
**-ఆలయ అభివృద్ధికి 50 కోట్లు మంజూరు..**

**వేములవాడ, ఆగస్టు 28 ( మన వార్తా ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
తిరుమల తరహాలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి భక్తుల సౌకర్యార్థం నిత్యాన్నదాన సత్రాన్ని ఏర్పాటు చేసేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దర్శనానికి మంత్రిహొబుధవారం రాగా,హొప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఆలయ ఈఓ వినోద్ రెడ్డి స్వాగతం పలికారు. అనంతరం మంత్రి, ప్రభుత్వ విప్ నకు ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అర్చకులు అద్దాల మండపంలో మంత్రి, విప్, కలెక్టర్, ఎస్పీకి ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, రానున్న కార్తీకమాసంలోగా భక్తులకు నిత్యాన్న సత్రం అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రణాళికబద్ధంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. సత్రం ఏర్పాటుకు దాతలు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాలని మంత్రి కోరారు. రాష్ట్రంలోనే అతిపెద్ద శైవ ఆలయం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి భక్తులకు స్వామివారి దర్శనం వేగంగా కల్పించేందుకు, మెరుగైన వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఆలయ అభివృద్ధికి శృంగేరి పీఠం, పండితులు, భక్తుల సూచనల మేరకు ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. రాజన్న కోడెల సమస్యలను పరిష్కరించామని గుర్తు చేశారు. రాజన్న ఆలయ అభివృద్ధికి సీఎం, మంత్రులు సంపూర్ణ సహకారం అందిస్తున్నారని తెలిపారు.

## గంజాయి నిందుతుడు అరెస్ట్ రిమాండ్ కి తరలింపు



**-100 గ్రాముల గంజాయి స్వాధీనం.**
**రాజన్న సిరిసిల్ల ఆగస్టు 28 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
సిరిసిల్ల రూరల్ సర్కిల్ కార్యాలయంలో వివరాలు వెల్లడించిన సి.ఐ మొగిలి.
ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ...వేములవాడ మండలం జయ్యారం గ్రామనికి చెందిన దప్పుల వంశీ దేవయ్య,23 అను వ్యక్తి ఇంటర్మీడియట్ చదివే సమయంలో గంజాయికు అలవాటు పడి హైదరాబాదులో సినిమాటోగ్రఫీ కోర్సు చేసే సమయంలో జల్సాలకు అలవాటు చేసుకొని అక్కడి నుండి వేములవాడకు వచ్చి అక్కడ ప్రైవేటు ఉద్యోగం చేసుకుంటూ అతనికి తెలిసిన వ్యక్తుల దగ్గర గంజాయిని కొని అందులో కొంత తాను తాగి మిగిలిన దానిని ఎక్కువ ధరలకు అమ్ముతూ డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో ముస్తాబాద్ లో గంజాయి కి అలవాటు పడిన వారికి అమ్మలని ముస్తాబద్ కి వస్తున్నాడనే నమ్మదగిన సమాచారం మేరకు ముస్తాబద్ ఎస్ ఐ మరియు సిబ్బంది తో వెళ్లగా ముస్తాబద్ శివారులో ఏ ఎం ఆర్ ఫంక్షన్ హాల్ వద్ద అనుమానంగా కనిపించగా అట్టి వ్యక్తి ని అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా అతని వద్ద నుండి 100 గ్రాముల గంజాయి,ఒక యాక్టివా స్కూటీ, ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి నేరస్తుడిని రిమాండ్ కు తరలించడం జరిగిందని సి.ఐ తెలిపారు.

## భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు



**గంభీరావుపేట ఆగస్టు 28 మన వార్త ప్రతినిధి**
కార్యక్రమంలో భాగంగా ఈరోజు గంభీరావుపేట మండల శాఖ ఆధ్వర్యంలో మండల శాఖ కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగినది భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ జిల్లా శాఖ ఆదేశాల మేరకు మండలంలో ఉన్నటువంటి 42 బూతులలో ప్రతి ఒక్క భూత్ అధ్యక్షుడు ఆ బూత్ పరిధిలో ఉన్నటువంటి కార్యకర్తలు అందరూ కలిసి పెద్ద ఎత్తున సభ్యత్వాలు చేసే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని గతంలో ఇచ్చినటువంటి సభ్యత్వాలు కంటే రెట్టింపు సభ్యత్వా చేయడానికి కృషి చేయాలని వచ్చే స్థానిక ఎలక్షన్లలో సభ్యత్వ నమోదు కార్యక్రమం అనేది ఒక ఆయుధముల పని చేస్తుందని కావున ప్రతి ఒక్క కార్యకర్త తప్పనిసరిగా తన విధిగా భావించి ప్రతి ఒక్క కార్యకర్త తనకంటూ ఒక టార్గెట్ పెట్టుకొని పెద్ద ఎత్తున సభ్యత్వాలు చేయించాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గంటా అశోక్ సభ్యత్వ నమోదు కార్యక్రమం మండల కన్వీనర్ మద్దుల రాజి రెడ్డి నియమించడం జరిగినది కో కన్వీనర్లుగా గడ్డమీద ప్రసాద్ రెడ్డి ని సిహెచ్ సత్యనారాయణ నియమించడం జరిగినది ఈ కార్యక్రమంలో మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు వాజిద్ హుస్సేన్ మాజీ వార్డు సభ్యులు రాజిరెడ్డి కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కోడె రమేష్ గుర్రపు నాగరాజ్ గౌడ్ పుల్య భాస్కర్ దేవేందర్ గణేష్ రెడ్డి మధు దుర్గేష్ నరసింహులు లింగం నరేష్ శ్రీనివాస్ మంద శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం..



**-తెలంగాణ ముఖ్యమంత్రికి బహిరంగ లేఖ...**
**-పరిపాలనలో పురోగతి లేదు...**
**-మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ తిరుపతయ్య...**

**జమ్మికుంట, ఆగస్టు 28( మన వార్త ప్రతినిధి):**
మానవ హక్కుల వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీగా మేము, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఏడో హామీ అమలను డిమాండ్ చేస్తూ, రాష్ట్ర ముఖ్యమంత్రికి రాసిన బహిరంగ లేఖను జమ్మికుంటలో విడుదల చేశాము. ఈ లేఖను జమ్మికుంటలో మానవ హక్కుల వేదిక సభ్యులు మరియు బావసారూప్యత గల సామాజిక కార్యకర్తల చేత మీదుగా మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ తిరుపతయ్య విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఆరు హామీలతో పాటు రాష్ట్రంలో ప్రజాస్వామ్య పునరుద్ధరణ ఉంటుందనే ఏడో హామీని ఇచ్చిన విషయం తెలిసిందే అని అన్నారు. కానీ గత తొమ్మిది నెలలుగా రాష్ట్రంలో ఆ విషయంలో ఎటువంటి పురోగతీ లేదన్నారు. గత పరిపాలనలో లాగానే ప్రజల భావ ప్రకటనా స్వేచ్ఛపై, ప్రజలకు రాజ్యాంగం ఇచ్చిన హక్కులపై, ప్రజల గౌరవంపై పోలీసుల అత్యాచారాలు యధావిధిగా కొనసాగుతున్నాయని మడిపడ్డారు. సభలు, సమావేశాలు, నిరసనలకు ఎప్పటిలాగానే అనుమతి ఇవ్వటం లేదని అన్నారు.నిరసనలు తెలియజేసే సంఘాలను ముందస్తు అరెస్టుల పేరిట రాజ్యాంగ విరుద్ధంగా ఇంటి వద్ద నుండి తీసుకెళ్లి పోలీస్ స్టేషన్లో బంధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరసనకారులపై లాఠీలు ఝులిపించడం యధావిధిగా జరుగుతున్నదన్నారు. పోలీస్ స్టేషన్లలో దొంగతనం పేరు మీద బలహీన వర్గాల వారిని, మహిళలను చిత్రహింసలు పెట్టడం ఎప్పటిలాగే కొనసాగుతున్నాయని అన్నారు. పోలీసు అత్యాచారాలకి సహజంగానే పేద వర్గాలు, నిమ్న కులాలు, ప్రత్యేకించి దళితలు ఎక్కువగా బలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో ప్రజాస్వామ్య పరిస్థితిలో మార్పు తీసుకొస్తామని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఈ దిశగా ఇంకా ఎటువంటి విధానపరమైన చర్య తీసుకోకపోవటం మంచిది కాదని అన్నారు.

# పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత..



–మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు..

**జమ్మికుంట,ఆగస్టు 28( మన వార్త ప్రతినిధి):**సీజనల్ వ్యాధులు వర్షాకాలంలో ఎక్కువగా వచ్చేఅవకాశం ఉన్నందున ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకొని,పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వరరావు అన్నారు. మున్సిపల్ పరిధిలోని 22 వ వార్డ్ లో వర్షాకాలం దృష్ట్యా డ్రైనేజీ సమస్య దోమల వల్ల విష జ్వరాలు వస్తున్నాయని వార్డ్ ప్రజలు చైర్మన్ ను దృష్టికి తీసుకుకెళ్లగా ఆయన వెంటనె స్పందించి కమీషనర్ ఎండి ఆయాజ్ తో కలిసి వార్డ్ లో పర్యటించి అక్కడి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వెంటనె పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డు ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొవాలని, సీజనల్ వ్యాధుల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఎం డీ అయాజ్ ,వార్డ్ అధ్యక్షుడు మంద రాజేష్ ,వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యలో రాణిస్తూ పేదరికం అడ్డుగా ఉన్న మిట్టపల్లి రఘునందన్ గురించి కాస్త ఆలోచించి మనవంతు సహకారం అందిద్దాం....



**వేములవాడ ఆగస్టు 28 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**

సిరిసిల్ల గీతనగర్లో ప్రభుత్వ పాఠశాలలో చదివి 10.వ తరగతిలో 10/10 సాధించి, బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సాధించిన మిట్టపల్లి రఘునందన్.అక్కడి ఫీజులు ఇతర ఖర్చుల కోసం దాతల నుండి ఆర్థిక సహాయం కోరుతున్నాడు. ఇప్పటి వరకు విద్య నేర్పిన ఉపాధ్యాయులు ఇతరుల సహాయంతో కొంత సమకూర్చడం జరిగింది. దుస్తులు ఫీజు ఇతర ఖర్చుల కోసం 18 నుండి 20వేల వరకు డబ్బులు అవసరం అవుతుందని, ఉండడానికి ఇల్లు కూడా సరిగ్గా లేని పేద విద్యార్థికి మీకు తోచిన సహాయం చేయండి అని విద్యనేర్పిన గురువుల ద్వారా సమాచారం అందించడం తో మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు మరియూ ఇతర గ్రూపులలో పోస్టు చేయడం జరుగుతుంది. దాతలు పేద విద్యార్థికి సాయం అందించే దాతలు ట్రస్టు ఫోన్ పే/గూగుల్ పే 89855 88060 నంబరుకు అందించాలని ట్రస్టు తరపున కోరుతున్నాము.

## గవర్నర్ కు స్వాగతం పలికిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**హన్మకొండ ఆగస్టు(మనవార్తప్రతినిధి కోడెపాకశ్రీకాంత్):** ఉమ్మడి వరంగల్ పర్యటనకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మను నిట్ లో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందించి,స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు వర్ధన్నపేట నియోజకవర్గానికి సంబందించిన పలు అభివృద్ధి పనుల గూర్చి గవర్నర్ తో చర్చించారు.

## కవులు, కళాకారులు, క్రీడాకారులతో గవర్నర్ సమావేశం



**హన్మకొండ ఆగస్టు 28(మనవార్తప్రతినిధి కొడెపాకశ్రీకాంత్ ):**హనుమకొండ కలెక్టరేట్ లో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ వరంగల్ , హనుమకొండ జిల్లాలకు చెందిన జిల్లాకు వివిధ రంగాలలో ప్రఖ్యాతిగాంచిన కవులు, కళాకారులు, రచయితలు జాతీయ అంతర్జాతీయ అవార్డులు పొందిన క్రీడాకారులు, సామాజిక కార్యకర్తలు పలు రంగాలకు చెందిన ప్రముఖులు డాక్టర్ లంక శివరాం ప్రసాద్( రచయిత), మొహమ్మద్ అన్వర్ మియా ఐఎంఏ ప్రెసిడెంట్, మండల పరశురాములు సామాజిక కార్యకర్త, గుల్షన్ ఉర్దూ రచయిత, నాగరాజు జాతీయ బ్లైండ్ పారాజోడో అవార్డు గ్రహీత, రోహన్ సింగ్ జాతీయ అవార్డు గ్రహీత, పిట్టల రాములు చేనేత జాతీయ అవార్డు గ్రహీత, వెంపటి శ్రావణి ప్రఖ్యాత కూచిపూడి నృత్య కళాకారుని, గిన్నిస్ బుక్ రికార్డు గ్రహీత, కొంగ రజిత మహిళా శక్తి అవార్డు గ్రహీత, హనుమకొండ జిల్లా నుండి అంపశయ్య నవీన్ ఏందిరా సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, పొట్లపల్లి శ్రీనివాసు కవి రచయిత, గజ్జల రంజిత్ శివతాండవం కళాకారుడు, పాండురంగారావు ఇంటాక్ కో కన్వీనర్, నెల్లుట్ల రమాదేవి కవి రచయిత, అజిత్ ఖాన్ ఆల్ ఇండియా గోల్డ్ మెడలిస్ట్, సారంగపాణి ప్రముఖ క్రీడాకారుడు, లక్ష్మీ కాంతారావు సహృదయ నాటక సంఘం ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు

## లక్ష్మారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు...



**కోనరావుపేట, ఆగస్టు 28 (మన వార్తా ప్రతినిధి )**రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మామిడిపెల్లి గ్రామంలో అనారోగ్యంతో మరణించిన మారు లక్ష్మారెడ్డి కుటుంబాన్ని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శించడం జరిగింది. వీరి వెంట సతీష్ రెడ్డి, ఎల్లారెడ్డి, జనార్ధన్,మహిపాల్, సాయి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో చనిపోయారు వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

**హసన్ పర్తి ఆగస్టు28(మనవార్తప్రతినిధి కోడెపాకశ్రీకాంత్):**హసన్పర్తిమండలంమల్లారెడ్డిపల్లి గ్రామం లో వక్కల సంతోష్ అనారోగ్యంతో చనిపోయారు వారి కుటుంబ సభ్యులకు మల్లారెడ్డిపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ యుగంధర్ యాదవ్ మానవతా ధ్రుపదం తో 50 కేజీల బియ్యం ఆర్థిక సహాయం చేసి వారి కుటుంబాన్ని ఓదార్చడం జరిగింది .వక్కల సంతోష్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో కేతాపాక రత్నాకర్, కేతాపాక తిరుపతి, పంజాల రాకేష్, బోళ్ల నవీన్, కందాల సాయినాథ్ జూపాక కుమారస్వామి,మరియు కుటుంబ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.




# ఎస్ సి గురుకులాల్లో బ్రహ్మకుమారి సంస్థతో ఒప్పందం రద్దు చేసుకోవాలి



–లేకుంటే డిఎస్ఎస్ భవన్ ముట్టడిస్తాం

–రాష్ట్ర కన్వీనర్ చాతల్ల సదానందం

**హసన్ పర్తి ఆగస్టు28(మనవార్తప్రతినిధి కోడెపాకశ్రీకాంత్):**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ సి గురుకులాల్లోని విద్యార్థుల మానసిక ఒత్తిల్లను తగ్గించేందుకు బ్రహ్మకుమారి సంస్థతో ట్రైనింగ్ క్లాసులు ఇప్పించే గురుకుల కార్యదర్శి అలుగు వర్షిణి ఆలోచన వెంటనే వాపస్ చేసుకోవాలి లేకుంటే గురుకులాల తల్లితండ్రుల ఆధ్వర్యంలో డిఎస్ఎస్ భవన్ ముట్టడిస్తామని పీపీఎల్ రాష్ట్ర కన్వీనర్ చాతల్ల సదానందం హెచ్చరించారు.ఎస్సి,ఎస్టి,బిసి మైనార్టీ,జనరల్,కెజిబివి లలో లేని బ్రహ్మకుమారి సంస్థ ఒప్పందం కేవలం సాంఘీక సంక్షేమ గురుకులంలోనే ఎందుకు? అని ప్రశ్నించారు.టీచర్స్ రిక్రూట్మెంట్ సక్రమంగా లేదని,స్పోర్ట్స్ జయింట్ సెక్రెటరీ ని తొలగించారని,పాఠశాల కళాశాలలో స్పోర్ట్స్ మెటీరియల్ లేదని,మంచి నాణ్యమైన భోజనం సన్న బియ్యం లేవని,శానిటేషన్ సక్రమంగా లేదని తెలిపారు. ప్రజలకు దూరంగా ఉండే ప్రజా పాలన ఎందుకు అని తెలంగాణ గురుకులాల,ప్రగతిశీల తల్లితండ్రుల సంఘం (పి పి ఎల్) రాష్ట్ర కన్వనర్ చాతల్ల సదానందం ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

# చారిత్రక వరంగల్ నగరం మరింత సుస్థిరాభివృద్ధి సాధించాలి




– రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

–హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు, అధికారులతో సమావేశం

**హనుమకొండ ఆగస్టు28(మనవార్తప్రతినిధి కోడెపాకశ్రీకాంత్):** వరంగల్ చారిత్రక వారసత్వ నగరం అని, కాకతీయులు పాలించిన సామ్రాజ్యంగా ఈ నగరానికి ఘనమైన చరిత్ర ఉన్నదని, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు.బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాలులో హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమావేశాన్ని నిర్వహించారు.జాతీయ గీతాలాపన అనంతరం హనుమకొండ వరంగల్ జిల్లాల అధికారులతో సమావేశం జరిగింది. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జిల్లాకు సంబంధించి విద్య, వైద్య ఆరోగ్య, ఎంజీఎం ఆసుపత్రి, మహిళ, శిశు సంక్షేమ శాఖ ఐసిడిఎస్, వ్యవసాయ, ఏనుమాముల వ్యవసాయ మార్కెట్, ఇతర శాఖలతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాష్ట్ర గవర్నర్ కు వివరించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య జిల్లాలో చారిత్రక దేవాలయాలు, ప్రదేశాలు, పార్కులు, స్మార్ట్ సిటీ, జాతీయ రహదారులు, ట్రాఫిక్ పలు అంశాలను గవర్నర్ కి వివరించారు.

# బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడి గా తాడెం రాజేందర్



**కమలాపూర్ ఆగస్టు 28 (మనవార్త ప్రతినిధి కళ్యాణ్)**

హనుమకొండ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం కమలాపూర్ మండల కేంద్రంలోని బుధవారం రోజున భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా కమలాపూర్ మండలానికి చెందిన తాడెం రాజేందర్ ని రాష్ట్ర అధ్యక్షుడు వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ నియమించారు. ఈ మేరకు తాడెం రాజేందర్ కి బుధవారం కొండేటి శ్రీధర్ నియామక పత్రం అందజేశారు. విద్యార్థి దశ నుండి తెలంగాణ ఉద్యమ సమయంలో అనేక పోరాటాలు నిర్వహించిన నేపథ్యంలో జిల్లా అధ్యక్షుడిగా నియమించినట్లు కొండేటి శ్రీధర్ పేర్కొన్నారు. గత 20 సంవత్సరాలుగా భారతీయ జనతా పార్టీలో క్రియాశీల కార్యకర్తగా ఉన్న తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షుడిగా నియమించిన ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు కొండేటి శ్రీధర్, కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్, మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్, హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ,ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం మహేందర్, రాష్ట్ర నాయకులు బన్న ప్రభాకర్, బిజెపి కమలాపూర్ మండల అధ్యక్షులు అశోక్ రెడ్డి కి తాడెం రాజేందర్ ధన్యవాదాలు తెలిపారు. నీతి, నిజాయితీ, నిబద్ధత, క్రమశిక్షణతో షెడ్యూల్ కులాలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను గుర్తించి ఉద్యమాలు చేపట్టి తన జాతికి న్యాయం జరిగేలా తన వంతు కృషి చేస్తానని పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని పార్టీ ఎదుగుదలకు తన వంతుగా కృషి చేస్తానని ఈ సందర్భంగా తాడెం రాజేందర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పింగళి ప్రశాంత్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన వోడిదల ప్రణవ్



**కమలాపూర్ ఆగస్టు 28, (మనవార్త ప్రతినిధి కళ్యాణ్ )**

కమలాపూర్ మండల కేంద్రంలోని శనిగరం గ్రామంలో సైబర్ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ ఏసిపి పింగిలి ప్రశాంత్ రెడ్డి తండ్రి జగన్మోహన్ రెడ్డి ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించిన హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు అనంతరం జగన్మోహన్ రెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# వరంగల్ జిల్లాలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ పర్యటన...



**హన్మకొండ ఆగస్టు 28(మనవార్త ప్రతినిధి కోడెపాకశ్రీకాంత్):**తెలంగాణ రాష్ట్ర గవర్నర్ హన్మకొండ, వరంగల్ జిల్లాల పర్యటన సందర్భంగా కార్యక్రమాలకు హాజరవుటకు గాను హెలికాప్టర్లో వచ్చిన ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిను హనుమకొండ లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల హెలిపాడ్ వద్ద పుష్పగుచ్చాలు అందించి ఘనంగా స్వాగతం పలికిన వరంగల్ నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ రాజయ్య, శాసనసభ్యులు,నాయిని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ, హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య, అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, కుడా చైర్మన్ ఇనగల వెంకటరామిరెడ్డి తదితరులు స్వాగతం పలికారు.